ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -100 పేజీలు - 08 సోమవారం 21 జూలై 2025



# జగన్ కోటరీ ఖాళీ

## గడప దాకా వచ్చిన అరెస్టు?

(రిపబ్లిక్ న్యూస్ జూలై 20)

ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు సృష్టిస్తోంది. వరసబెట్టి కీలక నేతలు అరెస్ట్ అవుతున్నారు. వీరిలో జగన్ కోటరీగా చెప్పుకునే వారే ఉన్నారు. అలా చూస్తే ఈ కేసులో అనేక మంది ముఖ్యులు జైలు పాలు అయ్యారు. ఆ లిస్ట్ చూస్తే కనుక వారంతా జగన్ కి అత్యంత సన్నిహితులుగా కోటరీ మనుషులుగా చెప్పుకుంటారు. ఇక చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అలాగే ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి అదే విధంగా ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి లను ఇప్పటికే అరెస్టు చేశారు.

జగన్ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న వారు అనుకూలంగా వ్యవహరించిన వారు ఇపుడు జైలులో ఉంటున్నారు. %ూశ్రీంశీ =ఝు౧% - పేదలను గురి పెడుతూ కూటమి బ్రహ్మాస్త్రం ఎంపీగా ఉంటూ జగన్ కోటరీలో ఉన్న మిధున్ రెడ్డి అరెస్టు తో ఈ కేసు పీక్స్ చేరుకుందని అంటున్నారు. తన కుమారుడుది తప్పు లేదని జగన్ కి సన్నిహితంగా ఉండడం వల్లనే అరెస్టు చేశారని ఆయన తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ విధంగా చూస్తే అనేక మంది అరెస్టులు ఇంకా ఉన్నాయా అన్న చర్చకు కూడా తావిస్తోంది. జగన్ కోటరీలో అతి ముఖ్యుడు అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సైతం అరెస్టు చేసే చాన్స్ ఉందని అంటున్నారు. ఇప్పటికే ఆయన మీద అటవీ భూములను కబ్జా చేశారు అన్న ఆరోపణల మీద ఉన్నారు.

మిగతా 2లో.



# మిథున్ రెడ్డికి రిమాండ్



(రిపబ్లిక్ న్యూస్ జూలై 20)
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. దాదాపు 7 గంటల విచారణ అనంతరం శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని సిట్ కార్యాలయంలో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది.
కోర్టులో మిథున్ రెడ్డి తరఫున న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించగా, సిట్ తరఫున కోటేశ్వరరావు వాదనలు వినిపించారు. తాము కస్టడీకి కోరుతున్నందున మిథున్ రెడ్డిని గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ కు పంపాలని సిట్ కోరగా, మిథున్ రెడ్డి ఓ ఎంపీ అని, ఆయనకు వై కేటగిరీ భద్రత ఉందని, ఆయనకు నెల్లూరు జిల్లా జైలులో ప్రత్యేక బ్యారక్ కేటాయించాలని న్యాయవాది నాగార్జునరెడ్డి కోరారుమిగతాది 2లో...

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం

- పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం..
- తెలంగాణలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం
- జాతీయ భాష అవసరం లేదు: కేటీఆర్ హెచ్చరిక
- అలా చేస్తూ తక్కువ మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగవుతాయి..



న్యూఢిల్లీ:(రిపబ్లిక్ న్యూస్ జూలై 20):కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య కీలక పాత్ర పోషిస్తున్నందున, అది దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను, ఆకాంక్షలను విస్మరించే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగిన 'టాక్ జర్నలిజం' 9వ ఎడిషన్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, ఉత్తరప్రదేశ్ వంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని మిగతా2లో...

# మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ..

- బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్



2లో



# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

- 242.72 టీఎంసీలకు చేరిన నిల్వలు
- మూడు, నాలుగు రోజుల్లో గేట్లుఎత్తే అవకాశం
- శ్రీశైలంకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి లక్ష క్యూసెక్కులు దిగువకు విడుదల

ఉరవకొండ జులై 20: నాగార్జునసాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 564.4 అడుగుల్లో మిగతా2లో...

# నేడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం..

- నేడు ఆల్‌పార్టీ మీటింగ్

న్యూఢిల్లీ:(రిపబ్లిక్ న్యూస్ జూలై 20) పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు జరుగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమవుతున్నాయి. 21 రోజులపాటు జరుగనున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలు న్నాయి. ఈ సందర్భంగా ఏడు పెండింగ్ బిల్లులతోపాటు 8 కొత్త బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం
మిగతాది 2లో...



# సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్:(రిపబ్లిక్ న్యూస్ జూలై 20) బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యా ఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొ చ్చారు. ఇవాళ(ఆదివారం) లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని మల్లు భట్టి విక్రమార్క దర్శించు కున్నారు. అమ్మవారికి మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు. దాదాపు రూ.1290 మిగతా2లో...

# మిథున్ రెడ్డికి రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

. పైగా మిథున్ రెడ్డి పార్లమెంటులో ప్యానెల్ స్పీకర్ గా చేశారని, ఆయన అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్ కు సమాచారం ఇవ్వాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది.మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారుల్లో ఒకరని, లిక్కర్ పాలసీ రూపకల్పన, డొల్ల కంపెనీలకు ముడుపుల సరఫరా వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించారని సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేసిన సిట్, మిథున్‌రెడ్డితో సహా మొత్తం 40 మంది ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు 3,200 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. మిథున్‌రెడ్డి అరెస్ట్‌పై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ కేసును సృష్టించారని, వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే, సిట్ మాత్రం ఈ కేసులో గట్టి ఆధారాలు సేకరించినట్లు పేర్కొంది.

# జగన్ కోటరీ ఖాళీ

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఆ కేసు లేకపోతే లిక్కర్ స్కాం లో అయినా పెద్దిరెడ్డి అరెస్టు జరగవచ్చు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే వైసీపీలో చక్రం తిప్పుతున్న నేతగా సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారు. ఆయన ప్రభుత్వం ఉన్నపుడు సకల శాఖల మంత్రిగా విపక్షాలు ప్రచారం చేసేవి. ఆయన మీద ఏ కేసులో అరెస్టు చేస్తారు అన్నది పక్కన పెడితే అరెస్టు మాత్రం జరగక తప్పదని అంటున్నారు. ఇక లిక్కర్ స్కాం లో చూస్తే కనుక 3,200 కోట్ల అతి పెద్ద కుంభకోణంగా సిట్ తేల్చిందని అంటున్నారు. అంతే కాదు చార్జిషీటులో అనేకసార్లు జగన్ పేరు ప్రస్తావన వచ్చినట్లుగా చెబుతున్నారు. జగన్ ఆదేశాలతోనే గత ప్రభుత్వంలో మద్యం పాలసీని తయారు చేశారు అని సిట్ అనుమానిస్తోంది అంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పన్నెండు మందిని అరెస్టు చేసిన సిట్ 13వ వ్యక్తిగా ఎవరిని అరెస్టు చేస్తుంది అన్న చర్చకు తెర లేస్తోంది ఇక చూస్తే కనుక ఈ కేసులో అరెస్టులు అన్నీ కూడా వరసబెట్టి సాగుతూ తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయం దాకా వచ్చి ఆగిందని అంటున్నారు. మరి ఈ కేసులో జగన్ అరెస్టు ఉంటుందా అన్న చర్చ అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ కేసులో అన్ని ఆధారాలు చూసుకున్న మీదటనే జగన్ కి నోటీసు ఇచ్చి విచారణకు పిలిపిస్తారు అని అంటున్నారు. మరి అరెస్టు అన్నది మాత్రం ఎవరి ఆలోచనల మేరకు వారు చెబుతున్నారు. కచ్చితంగా జరిగి తీరుతుందని కూటమి నేతలు అంటున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర అయితే లిక్కర్ స్కాం విషయం మీద కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ కేసులో త్వరలో అతి పెద్ద తిమింగలం బయటికొస్తుంది అని ఆయన సంచలన విషయాలనే బయటపెట్టారు. ఈ కేసులో ఇప్పటివరకు చిన్న తిమింగలాలు మాత్రమే బయటికొచ్చాయని ఆయన అన్నారు. ఇక ఏపీలో జరిగిన లిక్కర్ స్కాం అన్నది ప్రపంచంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణంగా ఆయన అభివర్ణించారు రవీంద్ర చెబుతున్న దానిని బట్టి చూస్తే ఆ అతి పెద్ద తిమింగళం ఎవరు ఏమిటి అన్నదే అంతా చర్చించుకుంటున్నారు.

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. **పునర్విభజన.. కేంద్రంపై అసంతృప్తి..** జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు అద్భుతమైన పనితీరును కనబరిచాయని, అయితే దీని ఫలితంగా నియోజకవర్గాల పునర్విభజనలో వాటికి తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించడం అన్యాయం అని ఆయన అన్నారు.1948లో 26 శాతంగా ఉన్న దక్షిణ భారతదేశ జనాభా ప్రస్తుతం 19 శాతానికి తగ్గిందని, కేరళలో 1950 నుండి ఇప్పటివరకు జనాభా కేవలం 69 శాతం మాత్రమే పెరిగిందని తెలిపారు. దీనికి భిన్నంగా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ సరిగా అమలు కాలేదని... 1950 నుండి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగిందన్నారు. దీనివల్ల పార్లమెంటులో ఉత్తరాది ప్రాతినిధ్యం పెరిగి, దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య వ్యవస్థకు ఇది మంచిది కాదని, మందబలంతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దక్షిణాది ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తుం దని కేటీఆర్ హెచ్చరించారు. "ఆంధ్రప్రదేశ్ పునర్వి భజన చట్టంలో తెలంగాణ, ఏపీలో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు చేయలేదు. కానీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకాశ్మీర్ , అస్సాంలో అసెంబ్లీ సీట్లను పెంచారు. పార్లమెంటు సాక్షిగా చట్టం చేసిన చోట సీట్లు పెంచకుండా, ఇతర రాష్ట్రాల్లో పెంచడం దేనికి నిదర్శనం?" అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనలో అన్యాయంపై కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా ఒకే అభిప్రాయంతో ఉందని, ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశామని ఆయన స్పష్టం చేశారు. జనాభా ఆధారంగా సీట్లు తగ్గిస్తే దక్షిణాదికి నష్టం జరుగుతుందని, అందుకే ఎంపీ సీట్లు అలాగే ఉంచి ఎమ్మెల్యే సీట్లు పెంచాలని సూచించారు. **హిందీని రుద్దే ప్రయత్నాలను ఖండించిన కేటీఆర్..** కేంద్ర ప్రభుత్వం జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలను కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. దేశానికి ఒక జాతీయ భాష ఉండాల్సిన అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. "మంద బలం, అధికారం ఉందని జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదు" అని ఆయన హెచ్చరించారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలకు నిలయమని, ప్రతి 250 కిలోమీటర్లకు భాష, సంస్కృతి, ఆహారం, వేషభాషలు మారతాయని ఆయన గుర్తు చేశారు. ఒక జాతీయ భాషను బలవంతంగా రుద్దితే తక్కువ ప్రజలు మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగు అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ఇంగ్లీష్ కున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్తే ప్రయోజనం ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభి ప్రాయంతో ఉన్నాయని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. **ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై ఆందోళనలు..** దేశంలో ప్రజాస్వామ్యం ఉందని, తమకు ఇష్టం వచ్చి నట్లు చేస్తానని బీజేపీ అనుకుంటే దాని పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఓటు హక్కును కోల్పోకూడదని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణపై తీవ్ర విమర్శలు వస్తున్నాయని, ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతు అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయని కేటీఆర్ అన్నారు. ఇది ఆందోళన కలిగించే విషయమని, ఈ పరిణామాలపై ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. "ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన తెలపనంత మాత్రాన అంతా బాగుందని కాదు. ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం ఇందుకు ఒక కారణం" అని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల తర్వాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే వాటిపై దృష్టి పెట్టాలని, ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయినా దానిమీద చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతోనే బీహార్‌లో ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయిందని, ఓట్ల గల్లంతు ఎంత పెద్ద ప్రభావం చూపుతుందో ఇది స్పష్టం చేస్తుందని ఆయన వివరించారు. **భవిష్యత్ రాజకీయాలపై కేటీఆర్ అభిప్రాయాలు:** ఉత్తర భారతదేశంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అంటే తనకు అభిమానం ఉందని కేటీఆర్ అన్నారు. దక్షిణ భారతదేశం నుంచి శశిథరూర్‌కు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. "భారతీయత మాత్రమే కోట్లాది మందిని కలిపి ఉంచగలుగుతుంది. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం" అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, నియోజకవర్గాల పునర్విభజన, భాషా విధానం, ఎన్నికల పారదర్శకత వంటి కీలక అంశాలపై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను, ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ..

- బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్

**న్యూఢిల్లీ:(రిపబ్లిక్ న్యూస్ జూలై 20):**ప్రధాని నరేంద్ర మోదీ జులై 23-24 తేదీల్లో బ్రిటన్‌లో పర్యటించనున్నారు. ఇది మోదీకి నాల్గో అధికారిక పర్యటన కానున్నది. అనంతరం ప్రధాని మోదీ జులై 25-26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటించను న్నారు. ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మోయిజు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లబోతున్నారు. ఇది ఆయనకు మూడో మల్దీవుల పర్యటన. అధ్యక్షుడు మోయిజు మాల్దీవుల్లో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల పర్యటన ఒక విదేశీ దేశాధినేత తొలి పర్యటన కానున్నది. యూకే పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో వివిధ అంశాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇద్దరు నాయకుల మధ్య చర్చలు జరుగనున్నాయి. ప్రధానమంత్రి మోదీ తన యూకే పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్-3ను సైతం కలిసే అవకాశం ఉన్నది. రెండు దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, పురోగతిపై చర్చించనున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణ, భద్రత, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం తదితర అంశాలపై చర్చలుంటాయి. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధానమంత్రి మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారు. వివిధ అంశాలపై మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజుతో ప్రధాని మోదీ



ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-మాల్దీవులు ఉమ్మడి ఆర్థిక, సముద్ర భద్రతా ఒప్పందంపై పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. 2024 అక్టోబర్‌లో మొహమ్మద్ మొయిజు భారతదేశాన్ని సందర్శించినప్పుడు రెండు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

## తప్పుడు ప్రచారం తగదు..

- పాశ్చాత్య మీడియాకు కేంద్ర మంత్రి చురకలు



**న్యూఢిల్లీ:(రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు.'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు.

## సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

(మొదటి పేజీ తరువాయి)

242.72 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 69 టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో నాగార్జున సాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తు న్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీ నీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటు ఒడగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కు లను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతు ఒడగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగు వకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు

## నేడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం..

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాండీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితో పాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాలలోనే పార్లమెంటు ముందుకు రానుంది.కాగా, ఆపరేషన్ సింధూర్ తర్వాత ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని పట్టుబట్టిన ఇండియా కూటమికి.. భారత్, పాక్ యుద్ధంలో 5 యుద్ధ విమానాలు నేలకూలాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయుధంగా మారనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవకాశాలున్నాయి.**నేడు అఖిలపక్ష సమావేశం..** 18వ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంటు భవన సముదాయంలోని ప్రధాన హాల్‌లో పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కేంద్ర మంత్రులతో పాటు, ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరుకానున్నారు. సభ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు.

## సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. **అమ్మవారి దర్శించుకున్న ప్రముఖులు** సింహవాహిని మహంకాళి అమ్మవారి దర్శనం కోసం పలువురు ప్రముఖులు క్యూ కడుతున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దర్శించుకున్నారు.

# ఇది ప్రతీకార చర్య...

**మిథున్ రెడ్డి అరెస్ట్ పై జగన్ స్పందన**

**%ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్**

**రాజకీయ కుట్రగా అభివర్ణించిన జగన్**

**ప్రజలకు అండగా నిలిచేవారిని అణచివేస్తున్నారని ఆగ్రహం**



**(రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టును రాజకీయ కుట్రగా, ప్రజలకు అండగా నిలిచే వారిని అణచివేయడానికి టీడీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రతీకార చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్ ద్వారా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు."మిథున్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం నుండి వరుసగా మూడు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన నాయకుడు. ఆయనను శనివారం రాత్రి విజయవాడలో సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల మద్యం కుంభకోణం ఆరోపణలతో ముడిపడి ఉంది. అయితే, ఈ కేసు పూర్తిగా కల్పితం, బెదిరింపులు, ఒత్తిడి, థర్డ్ డిగ్రీ టార్చర్, లంచాల ద్వారా రాబట్టిన బలవంతపు వాంగ్మూలాలపై ఆధారపడిన కేసు" అని జగన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2014-2019 మధ్య ఆయన పాలనలో జరిగిన అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్నారని, తన సొంత కుంభకోణాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని విమర్శించారు. "చంద్రబాబు రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రభుత్వ ఏజెన్సీలను, పచ్చ మీడియాను దుర్వినియోగం చేస్తున్నారు. 2014-19లో ప్రైవేట్ మద్యం సిండికేట్లు వృద్ధి చెందాయి, అవినీతి సంస్థాగతీకరించారు. ఇప్పుడు తనపై ఉన్న కేసులను రద్దు చేసుకోవడానికి, 2024-29 కాలానికి తన మద్యం విధానాన్ని సమర్థించుకోవడానికి వైసీపీ విధానంలో తప్పులు వెతుకుతున్నారు" అని ఆయన ఆరోపించారు. "టీడీపీ అసలు అజెండా ఇప్పుడు స్పష్టంగా ఉంది. వారు సిట్ ను ఉపయోగించి వైసీపీ నాయకులను విచారణ పేరుతో అరెస్టు చేసి, వారిని నిరవధికంగా జైలులో ఉంచడానికి న్యాయ ప్రక్రియను సాగదీయాలని కోరుకుంటున్నారు. వైసీపీని అణచివేయడానికి ఇటువంటి కుట్రలు జరిగిన ప్రతిసారీ, మేము ధైర్యంగా పోరాడాం. ప్రజలకు అండగా నిలబడి, వారికి గొంతుక ఇవ్వడం ద్వారానే మేము ఎదిగాం. అన్యాయాన్ని నేరుగా ఎదుర్కోవడం ద్వారానే వైసీపీ తనకంటూ గుర్తింపు తెచ్చుకుంది. టీడీపీ అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యంపై జరిగిన నేరం తప్ప మరొకటి కాదు. ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, వైసీపీ ప్రజలకు అండగా నిలబడుతుంది, వారి గళం మరియు వారి రక్షణగా ఉంటుంది... ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ..." అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# పశువుల సంతలో వసూళ్ల దందా



## లోపలే సొమ్ము చేసుకున్న బేరం
## బెదిరింపులతో లాగేసుకుంటున్న వైనం



**అనంతపురం, ప్రతినిధి, జులై 20 ( రిపబ్లిక్ న్యూస్ ):**
ప్రతి ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పశువుల సంత జరుగుతుంది. వేలల్లో పశువులను ప్రతివారం సంతకు తీసుకొస్తారు. పశువులు కొన్నింటిని వ్యాపారస్తులు కొనగా, మిగతా పశువులు కొన్నింటిని కబేళాలకు తరలిస్థారు. హైదరాబాద్, బెంగళూరు, కేరళ, తమిళనాడు వంటి ప్రాంతాలకు తరలిస్తారు. వ్యాపారస్తులను, వాహనదారులను అధికారులు బెదిరిస్తూ వసూళ్లు చేసుకుంటున్న వైనం యదేచ్ఛగా వ్యవసాయ మార్కెట్ యార్డులో కనిపిస్తోంది.

వివిధ వాహనాల్లో రెండు లేదా మూడు పశువులను తరలించినా కేవలం ఒక పశువుకు మాత్రమే 200 రూపాయలు తీసుకున్నట్లు రసీదును రైతులకు ఇచ్చారు. అయితే మూడు పశువులకు 600 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా కేవలం 200 తీసుకున్నట్లు రైతులకు రసీదులు ఇచ్చారు. మిగతా 400 రూపాయల సొమ్ము ఎవరి ఖాతాలోకి వెళ్లిందో అర్థం కావడం లేదు. ఇది ఇలా అయితే మిగతా భారీ వ్యాహనాలకు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ లోపల సొమ్ము ఇవ్వకపోతే వాహనాలను వెంబడిస్తూ అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు.

### రైతుల జేబులకు చిల్లులు

రైతులు తమ పశువులను దళారుల కారణంగా తక్కువ రేటుకు అమ్మ వలసి వరుస్తోంది. దీంతో కొనుగోలుదారులు
అధికంగా డబ్బును చెల్లించాల్సి వస్తోంది. పశువులను కొనేటప్పుడు వ్యాపారులు మధ్యవర్తిత్వం వహిస్తున్నారు. మధ్యవర్తిత్వం వల్ల దళారులు దండుకొని లబ్ధి



పొందుతున్నారు. పశువుల సంతలో దళారుల దందా వసూళ్లు ఎక్కువయ్యాయి. దీంతో రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. మధ్యవర్తిత్వంతో వ్యాపారులు అదనంగా డబ్బులను సొమ్ము చేసుకుంటున్నా ... మార్కెట్ యార్డ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ యంత్రాంగం దళారులను అరికట్టలేక లేకపోతున్నారు. పైగా మార్కెట్ యార్డు అధికారులే దళారులు లేనిదే పశువుల సంతలో వ్యాపారం జరగదని బహిరంగంగా చెబుతున్నారంటే .. అక్కడ ఎంత అవినీతి జరుగుతోందో అర్థమవుతోంది. దీంతో రైతులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. అయినా అధికారులలో చలనం లేదు. మధ్యవర్తిత్వం లేనిదే వ్యాపారాలు సజావుగా జరగవని మార్కెట్ యార్డ్ సూపర్ వైజర్ నిర్మొహమాటంగా చెబుతుండడం విశేషం. వ్యాపారం బేర సారాలాడిన సమయంలో వ్యాపారులు రైతులను బెదిరిస్తూ .. మార్కెట్ యార్డు లోపల అనేక రకాలుగా దందా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారం మొత్తం మార్కెట్ యార్డ్ సూపర్ వైజర్ కనుసన్నల్లోనే జరుగుతుండడం గమనార్హం. అయితే ఎనుములు, ఎద్దులు, ఆవులను వివిధ వాహనాలలో రైతులు సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్ యార్డ్ కు వ్యయ ప్రయాసాలకోర్చి తరలిస్తుంటారు. అయితే వ్యాపారం జరగక పోయినా, తిరిగి అదే వాహనాలలో వెళ్ళేటప్పుడు కూడా మార్కెట్ యార్డ్ లోపల అధికారులు చలానాలు వసూలు చేస్తారు. వ్యాపారం జరిగినా జరగకపోయినా మార్కెట్ యార్డ్ లోపల ఒక్కో పసువుకు 200 రూపాయల చొప్పున చలానా కట్టాల్సిందే. ఒకవేళ వాహనం లేని రైతులు కూడా తమ పశువులను తీసుకువచ్చి వ్యాపారం జరగలేదని చెప్పినా కూడా వీరితో చలానాలు వసూలు చేస్తారు. కొందరిని అధికారులు తమ వ్యక్తులనే గేట్ దగ్గర ఉంచి బెదిరింపులతో చలానాలను వసూళ్లు చేయిస్తున్నారు. మార్కెట్ యార్డ్ లో అటు దళారులు ఇటు అధికారులు రైతుల నుంచి అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. దళారుల అక్రమ సంపాదన పశువుల సంత ఆదాయానికి గండిపడుతోంది. పర్యవేక్షణ లోపించడం వల్ల దళారుల దందా అక్రమ వసూళ్లను అధికారులు అరికట్టలేక పోతున్నారు. మార్కెట్ యార్డ్ లో వ్యాపారస్తుల కంటే దళారులే అధికంగా ఉండి పశువుల సంత ఆదాయానికి గండి కొడుతున్నారు. దళారుల నుంచి అధిక మొత్తంలో పశువుల సంత అధికారులకు మరో మార్గంలో మామూళ్ల అందుతున్నాయా అన్నది ప్రశ్నార్థకమే ..

### భారీ వాహనాలలో పశువుల అక్రమ రవాణా




వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో భారీ వాహనాలతో పశువులు వివిధ రాష్ట్రాలకు అక్రమ రవాణా అవుతున్నాయి. అక్రమ రవాణాను అధికారులుఅడ్డుకోలేకపోతున్నారు. క్షేత్రస్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా విభిన్నమైన రీతిలో పశువుల అక్రమ రవాణా జిల్లా కేంద్రంగా జోరుగా సాగుతోంది. కబేళాలకు ఉమ్మడి జిల్లా కేంద్రంగా నిత్యం లారీలతో ఆంధ్ర నుంచి వివిధ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. పశు వుల మందలు అధికంగా ఉండడంతో జిల్లా కేంద్రంగా వారపు పశువుల సంతల్లో భారీగా కొనుగోలు చేస్తున్నారు.






### అధికారిక లెక్కలు గోప్యమా .. తారుమారా ..

మార్కెట్ యార్డుకు ప్రతి వారం వందల వాహనాల్లో వ్యాపారులు ఎద్దులు ఎనుములను తీసుకొస్తుంటారు. ఒక్కో పసువుకు 200 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రతి వారం దాదాపు పుపశువులు 500 నుంచి 800 పశువులను వ్యాపారస్తులు కొనుగోలు చేసి తరలిస్తుంటారు. దాదాపు 1,00,000 లక్ష నుంచి 1,60,000 లక్ష అరవై వేల రూపాయలు వసూలు చేస్తారు.అంటే నెలకు దాదాపు 5,00,000 లక్షలకు పైగా ఆదాయం. అయితే వ్యవసాయ మార్కెట్ యార్డ్ సంవత్సర ఆదాయ వనరులు 60 లక్షలకు పైగానే. అయితే వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారుల లెక్కలు గోప్యమా ... తారుమారా ... అన్నది వేచి చూడాల్సిందే.




# వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోండి

## మీడియా సమావేశంలో మండిపడిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**
కర్నూల్లోని వైఎస్సార్సీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు హెచ్చరించారు. మౌర్య ఇన్‌లోని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కార్యాలయంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు పరమేష్, లతీఫ్, జకియా అక్సారీ, పద్మలతా రెడ్డి, ఫరాజ్ ఖాన్, క్రాంతి కుమార్, రవణమ్మ, నాయకులు మెహబూబ్ ఖాన్, అబ్బాస్, తదితరులు మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం నగరంలోని 10వ వార్డు టిడిపి ఇంచార్జి మెహబూబ్ ఖాన్‌పై.. వైసీపీ కార్పొరేటర్ యూనుస్, జావీద్‌లు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి టి.జి భరత్ రౌడీలను



ప్రోత్సహిస్తున్నారని వ్యాఖ్యలు చేయడంపై వీరు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్వీ మోహన్ రెడ్డి యే రౌడీలను తయారుచేస్తున్నారన్నారు. రౌడీయిజం చేస్తున్న కార్పొరేటర్ యూనుస్‌ను మందలించాల్సిందిపోయి.. మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లడం సరైంది కాదన్నారు. వైసీపీ వార్డు కార్యాలయాన్ని వాళ్లే ధ్వంసం చేసుకొని మాపై నిందలు వేస్తున్నారని అన్నారు. కర్నూలును పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసుకుంటూ వెళుతుంటే దాడులతో అడ్డుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఏడాదిలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం సంక్షేమం, అభివృద్ధి ఎంతో చేశారన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడిన వైసీపీ నేతలు తక్షణమే సీఎం చంద్రబాబు నాయుడుకి, మంత్రి టి.జి భరత్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి టి.జి భరత్.. పార్టీలతో సంబంధం లేకుండా కర్నూలును అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో తమ తెలుగుదేశం పార్టీ సత్తా చాటిందన్న విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుతెచ్చుకోవాలని హితవు పలికారు.

# శ్రీ కామేశ్వరీ దేవికి పుట్టింటి పట్టు చీర...సారె





**మహానంది, జూలై 20 ( రిపబ్లిక్ న్యూస్):**
మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యులు ఆదివారం ఆలయ పరిసరాల్లో ప్రదర్శించిన కోలాటం నృత్యం భక్తులను ఆకట్టుకుంది. మూడు రాష్ట్రాల్లో విస్తరించిన బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యులు ఆషాఢ మాసం సందర్భంగా మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి ఆషాఢ మాసం పుట్టింటి పట్టుచీర, సారె సమర్పించారు. శోభా యాత్రగా వచ్చిన వారికి ఆలయ ఈఓ %చీ%. శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధాని, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించి మహానందీశ్వర స్వామికి పట్టువస్త్రాలు, కామేశ్వరీ దేవికి పుట్టింటి పట్టు చీర, సారె సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమిరెడ్డి ధనుంజయ రెడ్డి, అధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్గనైజర్ శివమ్మ, లీలా పరమేశ్వరి దేవి, అమరావతి, శ్యామల, సుశీలమ్మ, బుల్లెట్ రాముడు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు వైద్య సిబ్బందిపై సూపరింటెండెంట్ సీరియస్

**వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన వైనం**

**సర్వజనాసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన**

**ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం**

**అనంతపురము, ఆరోగ్యం, జులై 20 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆదివారం మధ్యాహ్నం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులతో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న కొందరు వైద్య సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులలో అలసత్వం వహిస్తున్న వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. పీజీ వైద్య విద్యార్థులకు సూచిస్తూ రోగులకు సేవ చేసేందుకు వచ్చిన మీరు అది మరిచిపోయి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీ



ఎఎంసి మార్చురీ వార్డ్, ఈసీజీ వార్డ్, సఖి సెంటర్, గైనిక్ వార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. సెక్యూరిటీ సిబ్బందిపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిధిలో నిర్లక్ష్య ధోరణి వీడి అప్రమత్తంగా వ్యవహరించాలని పలు మార్లు చెప్పినా పద్ధతిని మార్చుకోవడం లేదని మండిపడ్డారు. వైద్య సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని తెలిపారు. ఈ



సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తానే స్వయంగా స్ట్రెచ్చర్ ను కొంచెం దూరం వరకు తీసుకెళ్లారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈసీజీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ప్రస్తుతం అందుబాటులో లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# శ్రీ కామేశ్వరి అమ్మవారి వైభవంపై పుస్తకాల ముద్రణ





**మహానంది, జూలై 20, (రిపబ్లిక్ న్యూస్):**హైదరాబాద్‌కు చెందిన వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు, వారి కుమార్తెలు తంగిరాల హరికృష్ణ, కామేశ్వరీ కమల మాధవి, శ్రీనివాస సుధాకర్, మీనాక్షి సుబ్బలక్ష్మి, రాధలతో కలిసి వారి కులదైవం అయిన మహానందిలోని శ్రీ కామేశ్వరీ అమ్మవారి వైభవంపై 'శ్రీ కామేశ్వరి వ్రతకల్పం, పూజా విధానం' పుస్తకాన్ని ముద్రించారు. దీనిపై ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి, వేద పండితులు రవిశంకర్ అవధాని అభినందించారు. ఆదివారం మహానందిలో ఆ పుస్తకాలను అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆవిష్కరించారు. పుస్తక ముద్రణ దాతలు మాట్లాడుతూ శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు ఎంతో మహిమాన్వితురాలు అని, గత 170 సంవత్సరాలుగా మా కుటుంబీకుల ఇలవేల్పు అన్నారు. అమ్మవారి వైభవాన్ని, మహిమలను అందరికీ తెలియాలనే ఉద్దేశ్యం తో పుస్తకాలు ముద్రించామన్నారు.

## ప్రజలు డిజిటల్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 20)**
ఇటీవల కాలంలో టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అదే వేగంతో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని బ్యాంక్ మోసాలు, సోషల్ మీడియా వంచనలు, ఫేక్ లింకులు, యూపీఐ మోసాలు మొదలైనవి సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకుంటూ సైబర్ నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు ఆదివారం తెలిపారు. ఇటువంటి మోసాలను ప్రజలు ఎలా నివారించాలి?మీ ఓటిపి లు, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పవద్దుఅనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దుఫోన్ కి వచ్చిన అజ్ఞాత వ్యక్తుల మెసేజ్ లు, కాల్స్ కు స్పందించవద్దు.సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకండి.మీ ఫోన్లో ఫేక్ యాప్స్ ఇన్స్టాల్ చేయవద్దు.సైబర్ మోసానికి గురైతే వెంటనే చేయవలసినది:సైబర్ హెల్ప్ లైన్ నంబర్: 1930**www.cybercrime.gov.in**మీ దగ్గర పోలీస్ స్టేషన్ లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయండిప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలని , డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మీ భద్రత మీ చేతిలోనే ఉంటుందని ఎలాంటి అనుమానాస్పద లింకులు వచ్చినా క్లిక్ చేయకుండా ఉండాలని, అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ ల్యాబ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞ ప్తి చేశారు. ప్రజలను డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరగాళ్ళు మోసాలకు గురి చేయడానికి ప్రయత్నించి నట్లయితే ఆ పరిస్థితులలో ప్రజలు సైబర్ ల్యాబ్ పోలీసులను ఆశ్రయించాలని, ముందు జాగ్రత్త చర్యలతో అటువంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి అవగాహన పొందాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు

## చదువులతోపాటు క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది

### జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ విజేతలకు దగ్గుపాటి అభినందనలు -రాష్ట్రస్థాయిలో జిల్లా పేరును నిలబెట్టాలన్న ఎమ్మెల్యే

### జిల్లాస్థాయి విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం, స్పోర్ట్స్, జులై,(రిపబ్లిక్ న్యూస్ ) :** చదువులతోపాటు క్రీడలకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని నాయక్ నగర్ లో ఉన్న స్మాష్ అకాడమీలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిసాయి. బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 లో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పోటీల నిర్వాహకులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్




ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలకు అత్యధిక ప్రాధాన్య మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువులతోపాటు క్రీడలకు కూడా అధిక ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలకు శు భాకాంక్షలు తెలిపారు. బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. వీరంతా రాష్ట్రస్థాయిలో బాగా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో వారికి క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. తల్లిదండ్రులు కూడా కేవలం చదువులపై మాత్రమే ఒత్తిడి చేయకుండా క్రీడల వైపు కూడా తమ పిల్లలని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడల్లో రాణిస్తే చదువులో కూడా వారు రాణించే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలని సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి క్రీడల వైపు మొగ్గు చూపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.బుగ్గయ్య చౌదరి, జనరల్ సెక్రెటరీ జయ్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకుడు సాకే జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## జోహారాపురం నుండి వెంకాయపల్లె రోడ్డును తక్షణమే నిర్మించాలి

### -సిపిఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్







**కర్నూలు ప్రతినిధి జూలై 20(రిపబ్లిక్ న్యూస్)**
సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జోహారాపురం నుండి వెంకాయ పల్లె వరకు రోడ్డును, ఇరువైపుల కాలువలను నిర్మించాలని కోరుతూ జోహారాపురం సిపిఎం పార్టీ నాయకులు రమణ అధ్యక్షతన సంతకాల సేకరణ జోహారాపురం పాత కంపోస్టుయార్డ్ సర్కిల్లో జరిగింది.ఈకార్యక్రమం లో సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,నగర కార్యవర్గ సభ్యులు విజయ రామాంజనేయులు, సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మహమూద్,రంగస్వామి,సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ జోహారాపురం నుండి వెంకాయపల్లె వరకు రోడ్డును గత 20 సంవత్సరాల ముందు వేసిన రోడ్డు కాబట్టి రోడ్డు చిరిగిపోయి గుంతలుగా ఏర్పడి వాహనాలు, బాటసారులు నడవలేని పరిస్థితి ఉందన్నారు,ఈ విషయాన్ని గత చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వాలా దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు,నగర కార్పొరేషన్ లో మొదటి సభ్యుడైన మేయర్ వార్డు కావడం వలన ఆయన దృష్టి కి కూడా అనేకసార్లు తీసుకెళ్లిన పరిష్కారం కాకపోగా పట్టించుకోకపోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు,ఈ దారిలో ప్రభుత్వం ఇచ్చిన పేదల ఇండ్లు ఉన్న ఇందిరమ్మ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ,హౌసింగ్ బోర్డు కాలనీ, మజుందార్ నగర్,మణికంఠ హోమ్,కాలనీలే కాకుండా కర్నూలుమండల గ్రామాలు,నందికొట్కూరు మండల గ్రామాలు,కర్నూలు ఓల్డ్ సిటీకి,హాస్పిటల్స్ కు, కాలేజీలకు స్కూళ్లకు రాకపోకలు జరగాలన్న ఈ రోడ్డు ద్వారానే ప్రయాణం చేయవలసి వస్తుందని గుర్తు చేశారు,అలాగే హిందువుల ఇష్టదైవం ఎల్లమ్మ తల్లి గుడికి వెళ్లవలసిన వారు ఈ రోడ్డు నుండి వెళ్లి సవారమ్మను దర్శించుకుని వెళ్తున్నారని తెలిపారు, ఈ రోడ్డులో ప్రయాణిస్తున్న చాలామంది వాహనదారులు,బాటసారులు ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరుగొట్టుకుని హాస్పిటల్ల పాలై ఆర్థికంగా నష్ట పోయారని,వికలాంగులుగా మారారని బాధ వ్యక్తం చేశారు,అలాగే రోడ్డు మార్గంలో %ఎఎ% కెనాల్ క్రింది భాగంలో పెద్ద స్వరంగ కాలువ రక్షణ గోడ లేక పోవడం వలన చాలా వాహనాలు, ప్రయాణికులు రాత్రి వేళల్లో రోడ్డు సరిగా కనపడనందున వాటిలో పడి గాయాలపాలై వికలాంగులుగా మారారని గుర్తు చేశారు,పూర్వకాలం నుండి ఎక్కువ ప్రాధాన్యత కలిగిన రోడ్డును ఇప్పుడు మున్సిపల్ అధికారులు, %=ఒడీ% అధికారులు, పంచాయతీరాజ్ వారు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ కాలం వెళ్ళదియడం చాలా బాధాకర మన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుమీద బటన్ నొక్కుతున్నామని అదే అభివృద్ధి అని ప్రచారం చేసుకుంటూ రోడ్లు నిర్మించ కుండా అభివృద్ధి చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అందుకే వారు ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చిందని విమర్శించారు, అధికారంలోనికి రావడం కోసం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా మా అజెండా అని ప్రచారం చేయడం వల్లనే అధికారంలోకి వచ్చారని గుర్తుచేస్తూ అనేక మందికి అత్యవసరంగా ఉన్న రోడ్డును తక్షణమే నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని లేదంటే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నివాస ప్రాంత కాలనీల ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కరీం,తిప్పన్న,మధు, నూర్ వలి, ఇర్ఫాన్, అయ్యన్న,రామాంజనేయులు, మునిస్వామి మౌలాలి,కృష్ణ, ఎర్రమల, ప్రవీణ్, విశ్వనాథం,సుధాకర్, మద్దయ్య, రమేష్, వీరేష్, మద్దిలేటి, మా భాష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం....

### కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగంతో అక్రమ కేసులు....

### రాజంపేట ఎంపీ పి.వి.పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టుపై వైసీపీ నేతల నిరసన....



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 20**
రెడ్ బుక్ రాజ్యాంగంతో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైసీపీ నేతలు స్పష్టం చేశారు. ఇందులోభాగంగా మిథున్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం మదనపల్లె నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రెడ్ బుక్ పాలన చాలాకాలం సాగదన్నారు.రెడ్ బుక్ పాలన రాజ్యాంగానికి విరుద్ధంగా సాగిస్తున్నారని మండిపడ్డారు.ఎంపీ మిథున్ రెడ్డిపై మద్యం కుంభకోణం అక్రమ కేసునమోదు చేసి జైలుకు పంపాలని కూటమి నేతలు పథకం పన్నారని వాపోయారు.పథకంలో భాగంగానే లిక్కర్ కేసును క్రియేట్ చేసి ఈ దారుణానికి ఒడిగట్టారని పేర్కొన్నారు.2029లో జగనన్న పాలన వస్తుందని, అప్పుడు ఎవరినీ వదలమని స్పష్టం చేశారు. కూటమి నేతల లెక్క తేల్చి అసలు,వడ్డీతో కలిపి చెల్లిస్తామంటూ హర్షవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. మునిసిపల్ చైర్ పర్సన్ మనూజ మాట్లాడుతూ కూటమి నేతల కుట్రలు, కుతంత్రాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోందన్నారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం వాళ్లకు అలవాటుగా మారిందని విమర్శించారు.వీరి ఆటలు చాలాకాలం సాగవని, జగనన్న ప్రభుత్వం వస్తే అందరి లెక్కా తేలుస్తామంటూ ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు నరి బాబాయ్,లోకేష్ రాయల్,వార్డ్ కౌన్సిలర్ రేణుకా దేవి,స్టూడెంట్ యూత్ వింగ్ అధ్యక్షుడు అశోక్ రాయల్, పూర్ణ,కౌశిక్ రాజు అలాగే మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దేశీ తిప్పారెడ్డి మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ కేసులో అక్రమంగా అరెస్టు చేయడం సవాబు కాదని మండిపడ్డారు.

## శాంతిపురం,ముని దేవర లోపాల్గొన్న బహుజన సేన నాయకుల బృందం





**కుప్పం(రిపబ్లిక్ న్యూస్) జూలై 20** కోతి గుట్లపల్లి గ్రామం నందు నాగేష్ నిషా కుమారుడు రోహిత్ ఆదిత్య ముని దేవర కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప గారు మరియు జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ గారు గ్రామస్తులు భారీ సంఖ్యలో శాంతిపురం మండల కార్యదర్శి,వెంకటేష్ బహుజన సేన శాంతిపురం మండల నాయకులు, గంగప్ప సీనప్ప నాగరాజు బహుజన సేన నాయకులు కోతిగుట్లపల్లి దొరప్ప బహుజన సేన నాయకులు ఈ కార్యక్రమానికి పాల్గొనడం జరిగినది

## తండ్రీ కొడుకులపై కేసు నమోదు



**మహానంది, జూలై 20,( రిపబ్లిక్ న్యూస్):**
గోపవరం గ్రామంలో విద్యుత్ శాఖ లైన్ మెన్ వేణుగోపాల్ పై దాడి చేసిన ఘటనలో అదే గ్రామానికి చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో కొత్తపేట వీధిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద మరో ఉద్యోగి రవితో కలిసి మరమ్మతులు చేస్తుండగా కరెంట్ తీస్తారా అంటూ తండ్రీ కొడుకులైన బాల నడిపి మద్దిలేటి, మధుకృష్ణలు దుర్భాషలాడి కాళ్లు, చేతులతో దాడి చేశారన్నారు. లైన్ మెన్ వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

## సంగారెడ్డి అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులకు పిహెచ్డ్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని చెప్పారు. 22వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 23వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్లతో డెమోకు హాజరు కావాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి విగ్రహ ఊరేగింపు....

### అమ్మవారి ఊరేగింపులో అధిక సంఖ్యలో పోటెత్తిన భక్తులు ....

### డబ్బు మేళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ అమ్మవారి వేషధారణలో నృత్యం....







**గ్రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్)జులై 20**
భక్తుల పాలిట కొంగు బంగారమైన దిగువహరిజనవాడ గంగమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రామసముద్రం మండల కేంద్రంలో గంగమ్మ తల్లి జాతర కొనసాగుతోంది. కరుణ గల తల్లిని భారీ ఊరేగింపుతో గంగమ్మ తల్లి జాతరకు చేర్చారు. అడుగడుగునా అమ్మవారికి పూజా కార్యక్రమాలు,మంగళహారతులు పట్టి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సంతానం కోసం అమ్మవారి ఆలయం ఎదుట మహిళలు మొఖరిల్లి దీపారాధన చేసారు. సంతానం ప్రసాదించమని గంగమ్మతల్లిని వేడుకున్నారు. తమ కష్టాలను తొలగించి సుఖశాంతులు ప్రసాదించమని కోరుతూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడుతోంది.జాతర వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.జాతర నాలుగు రోజులపాటు జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. మంగళవారం ఏడు దేవాలయాలకు దీపాలు మోసి మొక్కులు చెల్లించుకుంటారని, అన్నదాన కారుక్రమాలు ఉంటాయని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు.తమ కష్టాలను తొలగించి సుఖశాంతులు ప్రసాదించమని కోరుతూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఊరేగింపులో భాగంగా,భక్తులు ప్రత్యేక పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ జాతర రామసముద్రంలోని ప్రజలకు ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమంగా మారింది.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది లారీలపై కేసు నమోదు...

### ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ కుమారు..



**ఇబ్రహీంపట్నం:-జులై 20(రిపబ్లిక్ న్యూస్)**
ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేశ్వరావు పేట, సత్తక్క పల్లి గ్రామ శివారులోని NH% 63 రహదారిపై ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 లారీలను మరియు బండ లింగాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 06 లారీలు, పట్టుకున్నట్టుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్, మెట్పల్లి

కాంతయ్య పట్టుకొన్నారుఆర్ ఐ ఫిర్యాదు మేరకు మొత్తము 10 లారీల యజమానులు, డ్రైవర్ లపై కేసు నమోదు చేయనైనది అని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గం చందర్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముక్కపాటి నరసింహారావు మనుమరాలి పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

**బారసాల కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభాను**
నందిగామ పట్టణంకు చెందిన డా.వెంకట సత్య ప్రకాష్ మనవడి బారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## ప్రమాణ పూర్తిగా ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పోలీస్ స్టేషన్ పరిధి లో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఈరోజు పోలీసు వారు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వారంద రూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్ మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవిఎల్వి నాయుడు, ఎస్సై అభిమన్యు, ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కమ్మ కళ్యాణ మండపంలో చందర్లపాడు జడ్పీటీసీ సభ్యులు ముక్కపాటి నరసింహారావు సోదరుని మనుమరాలు నూతన వస్త్రాబహుకరణ వేడుకలో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, పార్టీ నాయకులతో కలసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్ష లు తెలియజేసారు.

## కోనాయపాలెం గ్రామంలో సత్య సాయి సేవా సమితి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించి న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ సర్పంచ్ కూటమి నేతలతో కలిసి శుభారంభం చేశారు. ఈ వైద్య శిబిరం గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడం, ఆరోగ్య సమస్యల ను ముందుగా గుర్తించి చికిత్స అందించడం లక్ష్యంగా నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో సత్యసాయి సేవా సమితి చేస్తున్న కృషిని కొనియాడారు. "ఆరోగ్యమే మహాభాగ్యం. ఈ వైద్య శిబిరం ద్వారా అనేక మంది ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు, సలహాలు చికిత్స పొందే అవకాశం కలుగుతుంది. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య స్పృహను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని ఆమె అన్నారు. వైద్య శిబిరంలో వివిధ వైద్య నిపుణులు పాల్గొని, సాధారణ ఆరోగ్య పరీక్షల నుండి ప్రత్యేక చికిత్సల వరకు అనేక సేవలను అందించారు. గ్రామస్థు లు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవలను సద్వినియోగం చేసుకు న్నారు. శిబిరంలో ఉచిత ఔషధాలు, రక్త పరీక్షలు, షుగర్, రక్తపోటు పరీక్షలు ఇతర ముఖ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.
గ్రామ సర్పంచ్ కూటమి నేతలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, సత్యసాయి సేవా సమితి సేవా కార్యక్రమాల ను ప్రశంసించారు. ఈ శిబిరం గ్రామస్థుల ఆరోగ్య అవసరాల ను తీర్చడంలో సామాజిక సేవ లో ఒక మైలురాయిగా నిలిచింది. తంగిరాల సౌమ్య నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబ డడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. తంగిరాల సౌమ్య భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించి,ప్రజల ఆరోగ్యం సంక్షేమం

## అమ్మ ఆసరాతో బంగారు భవితకు బాసట

- అమ్మ అసోసియేషన్ సహకారాన్నిసద్వినియోగం చేసుకోండి
- కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
- పేదరికం లేని సమాజ నిర్మాణానికే పీ4 విధానం
- అమ్మ స్ఫూర్తితో మరెందరో మార్గదర్శులు ముందుకురావాలి
- అమ్మ చూపే మార్గంతో బంగారు కుటుంబాలలో వెలుగులు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
వ్యాపారం, వాణిజ్యం, కళలు. వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన విజయవాడలో పేద కుటుంబాల పిల్లలు బాగా చదువుకొని, ఉన్నతంగా ఎదగడానికి ఆర్థిక సమస్యలు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో అమ్మ అసోసియేషన్ అందిస్తున్న ప్రోత్సాహం వెలకట్టలేనిదని, అమ్మ సహకారం చిన్నారుల బంగారు భవితకు బాసటగా నిలుస్తుంద ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ఆధ్వర్యంలో ఆదివారం మొగల్రాజపురం అమ్మ కళ్యాణమండపంలో పేద కుటుంబాల విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్ ఆటోమొబైల్ రంగంలో పనిచేసే కుటుంబాలను అమ్మలా ఆదరిస్తోందని, మూడు దశాబ్దాలుగా క్రమంతప్పకుండా చిన్నారులకు ఉపకారవేతనాలు అందించడం ఎందరికో స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ ఏడాది 408 మందికి రూ. 16.50 లక్షలు ఉపకారవేతనాల తో పాటు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీ యమన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పీ4 విధానాన్ని తీసుకొచ్చారని. దాదాపు 300 బంగారు కుటుంబాలకు మార్గ దర్శులుగా వ్యవహరించి, ఆ కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు అమ్మ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని. ఈ స్ఫూర్తితో మరింత మంది వ్యక్తులు, ఎన్నారైలు, పారిశ్రామి కవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు మార్గదర్శులుగా ముందుకు రావాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని. ఈ కుటుంబాలే భవిష్యత్తులో ఏదో ఒక రోజు మార్గదర్శులు స్థాయికి ఎదిగేలా చేయూతనివ్వాలన్నారు. తమ కుటుంబం వెనుక ఓ పెద్ద మనిషి ఉన్నారనే ధైర్యమే పేద కుటుంబాలకు పెద్ద భరోసా అని. ఆ ధైర్యమే వారిని ముందుకు నడుపుతుందన్నారు. అవసరమైన వైద్య సేవలు అందించడం, మొగల్రాజపురం లోని బోయపాటి శివరామకృష్ణ య్య మునిసిపల్ పాఠశాలను దత్తత తీసుకుని సకల సౌకర్యా లు కల్పించడం, నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించడం, విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలు చేపట్టం ఇలా అమ్మ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు.

**మాదక ద్రవ్యాలు, ప్లాస్టిక్ వినియోగంపైనా అవగాహన కల్పించండి**
మాదక ద్రవ్యాలు మనిషి జీవితాలను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని, అదేవిధంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మనిషి ఆరోగ్యానికీ పెను ప్రమాదం ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ నేపథ్యంలో అమ్మా అసోసియేషన్ ద్వారా మాదకద్రవ్యాల దుష్పరిణామా లు, ప్లాస్టిక్ వస్తువుల వినియో గంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష-బాబు మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆటోనగర్, గవర్నర్‌పేటలో ఆటోమొబైల్ దుకాణాల్లో పనిచేసే సిబ్బంది, కుటుంబాల విద్యార్థులకు ఇప్పటివరకు రూ. కోటికిపైగా ఆర్థిక సహాయంతో పాటు నోట్ పుస్తకాలను అందించడం జరిగిందన్నారు. కానూరులో రూ. 60 లక్షలతో వృద్ధాశ్రమాన్ని నిర్మించి అనేకమంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో, బుడమేరు వరదల సమయంలోనూ ఇలా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు భాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన డా. జి.లక్ష్మీశ ఈరోజు ఓ ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవల చేసే స్థాయికి ఎదగడం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకట సుబ్బారావు, దోనేపూడి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.దుర్గామల్లికార్జున రావు, కార్యవర్గ సభ్యులతో పాటు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మిరియాల వెంకటే శ్వరరావు, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా.వెలగాజోషి, విద్యార్థి నీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ సర్పంచ్ కూటమి నేతల తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆమె కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో సాధించిన విజయాలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించా రు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అనేక విజయాలను సాధించిందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు స్థిరమైన పాలన అందిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక స్థిరత్వం అభివృద్ధి గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక లోటును అధిగమించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరి చేందుకు అనేక ప్రాజెక్టులు చేపట్టబడ్డాయి. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద అట్టడుగు వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇతర అర్హుల కోసం పింఛన్లు సకాలంలో అందించబడుతున్నాయి. ఈ పథకాలు రాష్ట్రంలోని అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. కొనయాపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించి న ఉచిత మెగా వైద్య శిబిరం వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చాయి. ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు సలహాలు అందించబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశా లను పెంచేందుకు మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కోనాయపాలెం గ్రామస్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్వాగతించారు. సౌమ్య నాయకత్వంలో నిర్వ హించబడిన ఈ కార్యక్రమం, ప్రజలకు ప్రభుత్వ విజయాలను తెలియజేయడంతో పాటు, వారి సమస్యలను నేరుగా వినే అవకాశాన్ని కల్పించింది.
'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ద్వారా, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను సౌమ్య ప్రజలకు వివరించారు. ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, గ్రామీణాభివృద్ధి వంటి కీలక అంశాలపై దృష్టి సారించిన ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో నిరంతరం కృషి చేస్తామని తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా తెలియజేశారు.





## ఈ నెల 21వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరి ష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీ దారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## డ్యాన్స్ కాంపిటీషన్స్ పోస్టర్ రిలీజ్ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛ విజయవాడ కార్యక్రమా లను ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన పెంచేందుకు డ్యాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తు న్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం సాయంత్రం హరిత బెరం పార్క్ లో డాన్స్ కాంపిటీషన్స్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొని పోటీలకు సంబంధించిన పోస్టర్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఆదివారం జూలై 27న హరిత బెరం పార్క్ లో డాన్స్ కాంపిటీషన్స్ ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి వయసు గల వారికి వివిధ కేటగిరీలు ఉంటాయని, మొదటి క్యాటగిరిలో 6 కంటే తక్కువ వయసు, ఏడు నుంచి పది వయసుగల వారు రెండో కేటగిరీ, 11 నుండి 15 వయసు గల వారు మూడో క్యాటగిరి, 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారు నాలుగో కేటగిరీలో డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోలో గ్రూప్ పర్ఫామెన్స్ లు క్లాసికల్ జనరల్ క్యాటగిరిలలో ఈ పోటీ కేటగిరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు విజయవాడ నగర పాలక సంస్థ వారి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పోస్ట్ లో ఉన్న రిజిస్ట్రేషన్ లింక్ ను క్లిక్ చేసి, వివరాలు నింపి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. లేదా కోడ్ ని స్కాన్ చేసి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె. చైతన్య, వెస్ట్ ఎమ్మార్వో షేక్ ఇంతియాజ్, విజయవాడ నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి కాలమే సమాధానం చెబుతుంది

**-ఎమ్మెల్సీ భరత్**



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 20** వైఎస్ఆర్సిపి కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ మిథన్ రెడ్డి పై పెట్టిన కేసు పెద్ద బోగస్ కేసు ఏమి ఆధారాలు లేకపోయినా అక్రమంగా అరెస్టు చేద్దామని చూస్తున్నారు కూటమి ప్రభుత్వానికి కాలమే సమాధానం చెబుతుంది అంటూ ఎమ్మెల్సీ భరత్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు

# ఉరుకుంద ఈరన్న స్వామి పాదయాత్ర



**ఓర్వకల్లు ప్రతినిధి ,జులై 20, (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నాడు ఓర్వకల్ నుంచి ఉరుకుందకు భక్తులు పాదయాత్రగా వెళ్లడం జరిగింది, ప్రతి సంవత్సరం శ్రావణమాసం అమావాస్యకు భక్తులు ఓర్వకల్లు నుండి ఉరుకుందకు పాదయాత్రగా వెళ్ళనున్నారు ఇప్పటికీ 16 సంవత్సరాలు అయినది, 17 వ సంవత్సరం వెళ్లన్నారు భక్తులు వెంకటేశ్వర్లు, మహేష్, కార్తీక్, విష్ణువర్ధన్, లింగన్న, తదితర భక్తులు వెళుతున్నారు

# CMRF చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామానికి జుర్రు సంతు గారికి 24,000 రూపాయలు, మద్వార్ తండా కు చెందిన దేవసూత్ నందిని గారికి 7500 రూపాయలు,సక్కుబాయి గారికి 15,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్లు రాజు నాయక్, సిద్దు, రవీందర్ నాయక్, సంజీవులు, సురేష్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,నాయకులు రామ్ రెడ్డి, జ్ఞానేశ్వర్ కురుమ, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇంటి శకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
నారాయణాఖేడ్ నియోజకవర్గం
నిజాంపేట్ మండలం కేంద్ర పరిధిలోని మండల కార్యాలయం లో ఇందిరమ్మ నమూనా ఇంటి శకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమం లో వారితో పాటు మండలం ఎంపీడీఓ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గానికి అభివృద్ధి పరంపర

## ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్‌కు 489.28 కోట్లు మంజూరు

## జగ్గయ్యపేట పట్టణ ఎర్రకాలువ పనులకు ?5.65 కోట్లు మంజూరు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 20 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కంటే రైతు అభివృద్ధే అసలైన అభివృద్ధి. ఇది చంద్రబాబు పాలనలోనే సాధ్యమవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ?489.28 కోట్లు మంజూరు. %+.నా. చీశీ%. 44, తేదీ: 18.07.2025 ప్రకారం నిధుల విడుదల. 38,627 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టు. వేదాద్రి వద్ద నుండి 386.27 క్యూసెక్స్ నీటిని రెండు దశల్లో ఎత్తి, డీవీఆర్ కాలువ ద్వారా మూడు స్థలాల్లో నీటి విడుదల. జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో 30o గ్రామాలకు లబ్ధి. జగ్గయ్యపేట పట్టణంలోని ఎర్రకాలువ లైనింగ్ పనులకు ?5.65 కోట్లు మంజూరు. శాంతి నగర్ నుండి చెరువు వరకు లైనింగ్ పనులు, కల్వర్టు ఏర్పాటు ద్వారా కాలనీల్లో ఇబ్బందుల నివారణ 2019 ఫిబ్రవరి 16న, నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన 2020లో, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం "వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్" గా పేరు మార్చినప్పటికీ పనులు కొనసాగలేదు. 2024 లో, తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చాక ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని, నెట్టెం రఘురాం తో కలిసి సీఎంను కలసి మళ్లీ నిధులు మంజూరు చేయించామని తెలిపారు ప్రస్తుతం మంగోలు ప్రాంతంలో పైప్ లైన్ పనులు ప్రగతిలో ఉన్నాయి ఎన్ఎస్పి నుండి నీటిని తీసుకొచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు, ఈ లిఫ్ట్ స్కీమ్ కీలకం

రైతులకు ప్రయోజనాలు:
రైతులు ప్రతి సీజన్ నీటి కోసం ఎదురుచూసే పరిస్థితి తొలగిపోతుంది. ఎన్ఎస్పి ఆయకట్టులో ఉన్న సాగుభూములకు స్థిరంగా సాగునీరు అందుతుంది.



వ్యవసాయంలో స్థిరత, ఆదాయం పెంపు భవిష్యత్తు తరాలకు నీటి భద్రత ఇది కలిగించబోతోంది.

ఎర్రకాలువ పనుల ప్రాముఖ్యత:శాంతినగర్ నుండి జగ్గయ్యపేట చెరువు వరకు ఉన్న ఎర్రకాలువ కు లైనింగ్, కల్వర్టు నిర్మించడం ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వ, మురుగు ప్రవాహాల సమస్యలు తొలగుతాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:మున్సిపల్ చైర్మన్: రాఘవేంద్ర రంగాపురం, మండల పార్టీ అధ్యక్షులు: కట్టా నరసింహారావు.నీటి సంఘాల నాయకులు:ఏలూరు గోపాలరావు, చిట్టూరి సుభాష్, మన్నే నారాయణ రావు, గాలం కృష్ణ, కర్ల నాగేశ్వరరావు, యలమందల నరసింహారావు, షేక్ మాబు హుస్సేన్,కౌన్సిలర్లు:కన్నెబోయిన రామలక్ష్మి,
పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకటి, టీడీపీ నాయకులు: గింజుపల్లి కృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తాతయ్య సంకల్పంప్రభుత్వం అనుకూలంగా ఉన్నప్పుడు ప్రజల ప్రగతికి ఎటువంటి అడ్డంకులు ఉండవు. మేము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేసి రైతన్నల జీవితాల్లో వెలుగు నింపుతాం.

# శ్రీ ఆరెల్లి మైసమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేట్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ ఆరెల్లి మైసమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ,వారితోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విట్టల్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ వార్డు మెంబర్ హనుమాన్లు, నాయకులు సాయి యాదవ్, సిద్దు,పండు,రవి,సాయి, తదితరులు ఉన్నారు.

# జడ్పీ నిధులతో త్రాగునీటి సమస్య తీర్చిన జడ్పీ చైర్మన్



**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ జూన్ 20:** రామకుప్పం మండల పరిధిలోని బైపరెడ్లపల్లి పంచాయతీ, గ్రామానికి త్రాగు నీరు కోసం జడ్పి నిధిలతో నూతనంగా నిర్మించిన బోరు సఫలం అవ్వడంతో బోరు బావికి సంబంధించిన మోటార్, స్టార్టర్, పంప్ సెట్, పైపులు, ఎలక్ట్రిక్ కేబల్ లను జడ్పి నిధుల ద్వారా మంజూరు చేసి త్రాగునీటి సమస్య తీర్చిన జడ్పిచైర్మన్ శ్రీనివాసులు(వాసు) భయపరెడ్లపల్లి సర్పంచ్ ఆనందప్ప మాట్లాడుతూ అడిగిన వెంటనే త్రాగునీటి సమస్య తీర్చిన జడ్పీ చైర్మన్ ను దృశ్యాలవలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.!

# బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు



**రాయికల్. జులై 20.( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా డిక్కీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ భారత్ సంస్థ అధ్యక్షులు నల్ల శ్యామ్ గారి నాయకత్వంలో ఈరోజు ప్రతి ఆదివారం లాగానే మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారి ఆధీనంలో బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆదివాసీ దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కురుశెంగ వేణు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ పౌరులుగా నిలిచిన కేసీఆర్ గారి నాయకత్వాన అసెంబ్లీకి అంబేద్కర్ పేరు పెట్టడం ఎంత ఘనత సాధించి యున్నదో ధర్మపురి పుణ్యక్షేత్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఘనంగా నిలబెట్టిన ఘనత కొప్పులీశ్వర్ గారిని కొనియాడారు అట్లే ఎస్టిఎసి అట్రాసిటీ మెంబర్గా బాబా సాహెబ్ లెక్కించిన అక్షరాల్లో తానుక సిరా చుక్కనని అంత గొప్ప భారత రాజ్యాంగ నిర్మాతనకు నల్ల శ్యామ్ గారి నాయకత్వం ఉన్న ప్రతి ఆదివారం జరగడం మహావరమని అన్నారు

# అరెల్లి మైసమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని మంగల్ పేట్ మూడవ వార్డులో ఆరెల్లి మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొనీ అమ్మ వారి ఆశీస్సులు పొందినారు. కాలనీ పెద్దలు సీనియర్ నాయకులు శాలువాతో %జూఎతీ% గారికి సన్మానించరు గుడి పురోహితులు చేత తీర్థ ప్రసాదాలు స్వీకరించిన లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, వారితోపాటు భూమయ్య మాజీ ఉపసర్పంచ్,శంకర్ శెట్కార్,సంతోష్ శెట్కార్.అంబదాస్. మహేష్. నర్సింలు,రవి, రాజు,గోపాల్ ,కృష్ణ రెడ్డి,బీ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుడు మృతి

**రాయికల్. జూలై 20.( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆటో యూనియన్ అధ్యక్షుడు సామల ప్రసాద్ మాట్లాడుతూ. రాజారాం గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు పల్లెపు నరసయ్య( వడ్డెర కులం). చెందిన వ్యక్తి అకస్మాత్తుగా గుండెపోటు తోటి మృతి చెందాడు. పల్లెపు నరసయ్య అనే వ్యక్తికి ఇద్దరు ఆడపిల్లలు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని రాయికల్ యూనియన్ వాళ్లు తెలపడం జరిగింది.రాయికల్ మండలం ఆటో కార్మికుల తరఫున సంతాపం తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో. అధ్యక్షుడు సామర్ల ప్రసాద్. కార్యదర్శి. %వీణ%. జమీల్. బోర్డు కమిటీ నెంబర్స్. %టాని%. మోసినూ. %వీణ%. రపిక్. కొక్కు గంగారెడ్డి. కార్యవర్గ సభ్యులు. %వీణ%. ముస్తాక్. ధర్మరాజు %వీణ%. సల్లు. %దీ%. రాజ్యం. అంజయ్య. జలీల్. శీను. ప్రభాకర్. కల్లెడ రవి. గుగ్గిళ్ళ నరేష్.ఆటో కార్మికులందరూ పాల్గొన్నారు.

# వటపల్లి లో జరిగిన ఆషాఢమస బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొనీ, బోనం ఎత్తి ,అమ్మవారి దర్శనం చేసుకున్న మాజీ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి

**బోనాలు.. ఆధ్యాత్మిక సంబరాలు..**

**సంస్కృతి సంప్రదాయాలకు మన పల్లెలు పట్టుగొమ్మలు...**

**అమ్మ దయతో ప్రజలంతా బాగుండాలి:**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**







ఆందోల్ నియోజకవర్గంలోని జోగిపేట మున్సిపాలిటీలో, వట్ పల్లి మండల కేంద్రంతోపాటు గౌరెకల్ గ్రామంలో బోనాల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. మహిళలు బోనమెత్తారు.అనంతరం బిక్షపతి మాట్లాడుతూ మన తెలంగాణ పల్లెల్లో సంస్కృతి, సంప్రదాయలకు పట్టుగొమ్మలని, పెద్దల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలకు పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మిక ఉత్సవాలైన బోనాలు, జాతరాలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఆధ్యాత్మిక సంబరాలలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివాజీ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ గౌడ్,బి.ఆర్.ఎస్ నాయకులు మారుతి,చంద్రశేఖర్,వీరేశం, పెద్దగొల్ల మహేష్ మరియు నాయకులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# శివపార్వతుల లీలలు అమోఘం

## పండితులు మదన్మోహన్ స్వామీజీ ప్రవచనాలు

## ఆసక్తి గా వింటున్న రాజస్థాని మహిళ మండలి







**తాండూరు, జూలై 20 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు రాజస్థాని మహిళ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివ మహాపురాణం లో శివపార్వతుల లీలలు ఎంతో మహిమాన్వితమైనవి అని జైపూర్ పండితులు మదన్మోహన్ స్వామీజీ చేస్తున్న ప్రవచలు ఇందుకు నిదర్శనమని తాండూరు రాజస్థాని మహిళ మండలి సభ్యులు తెలిపారు. ఆదివారం తాండూరు పట్టణంలోని గగ్రానీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జైపూర్ నుంచి వచ్చిన ప్రముఖ పండితులు మదన్ మోహన్ స్వామిజీ మహా శివ పురాణం పై ప్రవచనాలను వినిపించారు.ఈ ప్రవచనలు రాజస్థానీ మహిళా మండలి తో పాటు, మార్వాడి యువ మంచ్ సభ్యులు వారి కుటుంబీకులు అధిక సంఖ్యలో పాల్గొని విన్నారు.అలగే శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో వైభవ్ బూబ్ శివునిగా, పార్వతిగా మేఘనా భూబ్ ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రవచనాలు విన్న మహిళలు,శివ పార్వతులను కొలిస్తే. భక్తి మార్గాన్ని అనుసరించ వలసిన నియమాలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఈ శివ మహాపూరణంకు కర్ణాటక రాష్ట్రం యాదగిరి, సేడం, గుల్బర్గా, వికారాబాద్, సదాశివపేట్, మహబూబ్ నగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మండలి అధ్యక్షురాలు కిరణ్ మన్మోహన్ సార్డా, కార్యదర్శి వర్షా కైలాస్ సార్డా, కోశాధికారి కల్పన ఆనంద్ రాఠీ, హేమా గోవింద్ సోని, వైజయంతి భగవాన్ దాస్ బూబ్, రాధిక మధుసూదన్ సార్డా, రీతు సంజయ్ సోని, సమాజం పెద్దలు, మమిళలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులదే కీలక పాత్ర

## - ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరిగెల అశోక్ కుమార్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 20( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులదే కీలకపాత్ర అని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ కుమార్ అన్నారు. ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు( టీయూడబ్ల్యూజే, ఐజేయు ) జిల్లా కార్యవర్గ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనివని అన్నారు. త్వరలో జరగబోయే ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల 60వ వార్షికోత్సవంలో జర్నలిస్టు సహకారం ఉండాలని కోరారు. జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా పరిగణించే జర్నలిస్టులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం తాము చేస్తున్న కృషికి సమాజం కూడా తమకు అండగా నిలువాలని కోరారు. వాకర్స్ యూనియన్ అధ్యక్షుడు గుండా సురేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షుడు హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, చింత నరేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా సురేష్, ఉపాధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, కోశాధికారి ఎంబారి శ్రీనివాస్, ఎర్ర నరసయ్య, చల్ల లక్ష్మారెడ్డి, రామేశ్వరరావు, అత్తినేని శంకర్, ములాసపు రాజన్న, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్ రావు, రమణారావు, రఘునందన్, పరంధాం, రాజు, ముషీరుద్దీన్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల ఉత్సవా లో పాల్గొన్న ఆర్బిఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి

## పూజలు ప్రత్యేక పూజలు సన్మానాలు -అమ్మవార్లను దర్శించుకున్న శ్రీనివాస్ రెడ్డి







**తాండూరు జూలై 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఆషాడ బోనాలను పురస్కరించుకొని తాండూరు పట్టణంలో పలు గ్రామ దేవతలైన కట్ట మైసమ్మ, కాళికాదేవి రాయకుంట మైసమ్మ తదితర దేవాలయాలలో ఆషాడ బోనాల మహెూత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి ఆషాడ బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ మేరకు సాయిపూర్ ఆదర్శ కాలనీలోగల కట్ట మైసమ్మ అదేవిధంగా శ్రీ కాళికాదేవి దేవాలయం, సాయిపూర్ లోనిరాయకుంట మైసమ్మ దేవాలయం, గాంధీ నగర్ లోని మైసమ్మ దేవాలయం లో ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

## - ప్రజలంతా కాంగ్రెస్ పాలనపై విసుగు చెందారు - మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పరిపాలన పై విసుగు చెంది , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సుముఖంగా ఉన్నారని జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పేర్కొన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండలం లోని ఉండేడ గ్రామం లో భారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఘోర విఫలమైందని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ అందజేసిన సంక్షేమ పథకాల గూర్చి, ధర్మపురి నియోజకవర్గంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను బిఆర్ఎస్ కార్యకర్తలంతా గడపగడపకు వెళ్లి క్షుణ్ణంగా వివరించాలన్నారు. పార్టీ కార్యకర్తలంతా సంఘటితమై ఐకమత్యంతో పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి కంకణ బద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల మల్లేశం, మారం జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు రామడుగు రాజేష్, ఆల్లె వెంకటేష్ యాదవ్, ఎండి రియాజ్, మేకల రాజేశం, ఉప్పు రాజయ్య, ఉండెడ గ్రామ శాఖ అధ్యక్షుడు గంధం తిరుపతి, సుధగొని శ్రీనివాస్, గంధం రవి, చొప్పదండి లక్ష్మణ్, గంధం అంకుల్, విలాసాగరం శ్రీనివాస్, ఆవుల మల్లేష్, పోతు తిరుపతి, చిలుక రాజేష్, పోతు కాంతయ్య, చొప్పదండి శంకరయ్య లతోపాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

## ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమమే నా ఆకాంక్ష" ౹ ఎమ్మెల్యే మదన్ మోహన్ .



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పట్టణ కేంద్రం, ఘనంగా నిర్వహించబడిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ బోనాల వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు, భజన బృందాలు, డీజే లతో ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిదేవి కృప ఎల్లారెడ్డి ప్రజలందరిపైనా ఉండాలి. ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నాను. రైతులకు మంచి పంటలు పండాలి, మార్కెట్‌లో సరైన ధరలు లభించాలి %-% ఇదే నా ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వందలాది మంది కాలనీ వాసులు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జాతర ముగిసింది.

# అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలను కొనసాగిద్దాం

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను స్మరించుకుంటూ, కొనసాగిద్దామని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు విశ్వవ్యాప్తం అని బడుగు, బలహీన వర్గాలు, వెనుక బడిన వర్గాలు, మైనారిటీల కోసం అనేక పోరాటాలు చేసిన మహనీయుడు అంబేద్కర్ గారని గుర్తు చేశారు. ప్రతి ఆదివారం నిమ్న వర్గాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ ల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్నా ఇట్టి కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో నిర్వహించడం అభినందనీయమన్నారు రాజ్యాంగం పరిరక్షణ చేసుకోవాలని, రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ఇంచార్జిగా నియామకమైన కొప్పుల ఈశ్వర్ ను నల్ల శ్యామ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరగంటి రమణారావు, మేన్నేని రవిందర్ రావు, గోస్కుల జలందర్, మాధవరావు, బొల్లం రమేష్, నేరెళ్ల గంగారెడ్డి, ఆనంతుల కాంతారావు, తెలంగాణ శక్తి ఎడిటర్ తక్కళ్ళ దేవయ్య, మట్టిపూలు పత్రిక ఎడిటర్ మద్దెల నారాయణ, నకుమల్ల లక్ష్మి నారాయణ, కాయితి శ్రీనివాస్, పల్లె రవి, బొట్ల విజయ్ రతన్, చెనల్ల సుమన్, బొల్లం ప్రభాకర్, జవ్వాజి శంకర్, బత్తుల ప్రదీప్ రావు, పొనగంటి రాజయ్య, బుర్ర ప్రవీన్, పొనగంటి రాజారత్నం, ఐల్నేని ఆనందరావు, లక్ష్మణ్, దాసండ్ల కమలాకర్, పడిదం వెంకటేష్, నల్ల సురేష్, తూము వెంకటేష్, తూము పూర్ణచందర్, ముద్దమళ్ళ ప్రవీణ్ కుమార్, దాసరి లచ్చయ్య, బొల్లం రమేష్, కంటె అంజయ్య, బొంకంటి రవి, నర్ర రాజేందర్, కడమండ వెంకటి, ఆవారి చందు, భీమ సత్తయ్య, బలభక్తుల కిషన్, అటుకుల సులోచన, ఎడ్ల రవి, మ్యాదరి శ్రీహరి, దాసరి ప్రవీణ్, రాగం రమేష్, జనప వెంకటేష్, బుయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, మూగల జలందర్, సంగ మల్లేశం, శ్రీపతి మనోహర్, ఎండి. శమి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస బోనల వేడుకల్లో పాల్గొన్న నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్** నారాయణాఖేడ్ నియోజకవర్గంనారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మంగల్ పేట్ లోని అరెల్లి మైసమ్మ అమ్మవారి బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాసం బోనాల పండుగలో పాల్గొని బోనం ఎత్తుకున్న బాన్సువాడ ఎమ్మెల్యే,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం,తాడ్కోల్ 2%దీఎఖ% కాలనీ, ప్రెస్ కాలని, కోటగల్లి లోని అన్ని కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఆషాఢ మాసం బోనాల పండుగలో పాల్గొని బోనం ఎత్తుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ఈ బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిదులు, అమ్మ వారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నారాయణాఖేడ్ మండల పరిధిలో పీర్ల తండా(అబ్బేంద)లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ
?? రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు
? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజరూ అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు.
? మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు,
? ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జీవుల నాయక్ మాజీ ఎంపీపీ, రమేష్ చౌహన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, రాం రెడ్డి, మరియు పరుశురాం మరియు తండా పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై21రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంమనూర్ మండలం దోసపల్లి గ్రామంలో ఊరడమ్మ మరియు లక్ష్మమ్మ తల్లి బోనాల కార్యక్రమానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ జడ్పిటిసి నాగేందర్, మాజీ సర్పంచ్ సంజీవ్, నాయకులు యాదుగొండ, హనుమంతరావు పటేల్,భీమ్ రావు,సమీ, శరప్ప, శివ శంకర్, శివరాజ్, సంతోష్ కుమార్, ప్రకాష్, నర్సింలు, చింటూ నరేష్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్, అశోక్, బాబు, సన్ శెట్టి తదితరులు ఉన్నారు.

# బిసి వెల్ఫేర్ హాస్టల్ నందు డోన్ శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన

**శక్తి యాప్, ఫోక్సో కేసులు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన**

**సబ్ ఇన్స్పెక్టర్ కె.మమత**






**నంద్యాల క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** డోన్ పట్టణం నందు గల బీసీ వెల్ఫేర్ హాస్టల్ నందు డోన్ శక్తి టీం సబ్ ఇన్స్పెక్టర్ మమత ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణంలో సమావేశమై శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి,డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు,ఈవ్ టీజింగ్ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు.

# మిథున్ రెడ్డి అరెస్ట్ అన్యాయం అక్రమం : బోగోలు.

**వెలుగోడు క్రైం, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసులు విచారణ పేరుతో కడప ఎంపీ మిథున్ రెడ్డి విజయవాడ కు పిలిపించి అన్యాయంగా ,అక్రమంగా అరెస్టు చేయడం తగదని వైయస్సార్సీపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోగోలు శివ శంకర్ నాయుడు అన్నారు. ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ మద్యం వ్యాపారానికి, లావాదేవీలకు కడప ఎంపీ మిథున్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేకున్నా, ఎలాంటి అక్రమాలకు పాల్పడకున్న పోలీసులు తెలుగుదేశం పార్టీ పెద్దల అండదండలతో దౌర్జన్యంగా, దుర్మార్గంగా అరెస్టు చేయడం తగదు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రులు పదేపదే తమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడం ఎందుకన్నారు. తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రంలో ప్రజల మనిషిగా నిలిచారన్నారు. ఇంక ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలలో ఒక పెన్షన్ తప్పనిచ్చి ఏది నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వైసిపి నాయకులపై దౌర్జన్యంగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం వారికి చెందిందన్నారు. సూపర్ సిక్స్ పథకంలో ఒక్క పథకం తప్ప ఏ ఒక్కటి ఈ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు అమలు చేయకుండా వారిని మోసగించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ధమనకాండను, దౌర్జన్యాలను ఎండగట్టాలనే ఉద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా బాబు షూరిటీ గ్యారెంటీ మోసం కార్యక్రమంతో ప్రజల ముందుకు వెళుతున్న అన్నారు. అందులో భాగంగానే శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సోమవారం నుండి నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి, తెలుగుదేశం చేస్తున్న మోసాలను, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, రాష్ట్రంలో పెరిగిన దౌర్జన్యాలు తదితర విషయాలను ప్రజలకు వివరించడానికి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# పచ్చి రొట్టెతో ఎరువులు ఆదా - ఏవో పవన్ కుమార్..

**బండి ఆత్మకూరు,జులై 20, (రిపబ్లిక్ న్యూస్): -**

జీవన ఎరువులు పచ్చిరొట్టెతో సుమారు 35 శాతం రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జీవన ఎరువుల ద్వారా నేలకు జీవం,సారం పెంపు, నేల నిర్మాణం, ఆరోగ్యకరమైన నేలతో పాటు భూమిలో పోషకాల వృధా తగ్గింపుతో సాగు ఖర్చులు తగ్గి పెట్టుబడి ఆదా అవుతుందని ఏవో తెలిపారు. జీవన ఎరువులైన రైజోబియం, అజోటోబాక్టర్, అజోస్పైరిల్లం, బ్లూగ్రీన్ ఆల్గే, అజోల్లా, మైకోరైజలు వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు అందిస్తుందన్నారు. ఫాస్ఫరస్ కరిగించు ఎరువులు,పొటాష్ కరిగించు ఎరువులు నేలలోని పోషకాలను కరిగించి పంటకు అందిస్తాయనీ సూచించారు. జీవన ఎరువుల కాలపరిమితి 6-12 నెలలు, గడువు మించని ఎరువులు మాత్రమే వాడాలనీ తెలిపారు. రసాయనిక ఎరువులు కీటక నాశకాలతో కలిపి వేయకూడదన్నారు. నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని ఏవో తెలిపారు. మరింత సమాచారం కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఏవో రైతులను కోరారు.



**పచ్చి రొట్టె పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్ (ఫైల్ ఫోటో)**

# పాములపాడులో “బాబు షూరిటీ-మోసం గ్యారంటీ”కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలు విడుదల చేసిన వైఎస్ఆర్సిపి నందికొట్కూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ దారా సుధీర్

**పాములపాడు జులై 20 రిపబ్లిక్ న్యూస్:-**

మండల కేంద్రమైన పాములపాడులో ఈరోజు (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ కరపత్రాలను వైఎస్ఆర్సిపి నందికొట్కూరు నియోజవర్గం ఇంచార్జ్-డాక్టర్- ధారా సుధీర్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తెలుగు.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్ - సయ్యద్.ముర్తుజాఅలీ, మద్దూరు ఎంపీటీసీ- బషీర్ అహమ్మద్, చెలిమిల్ల ఎంపీటీసీ-సురేష్, మద్దూరు-అబ్దుల్ జబ్బార్, మద్దూరు ఉప సర్పంచ్ శీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు-సయ్యద్ భాష, జంశీర్, షఫీ, ఇషాక్ , మహబూబ్ బాషా, హుస్సేన్ భాష,ప్రభాకర్, శెట్టి శివలింగం, స్వామి దాసు, మున్నా ,కమలాకర్, కృష్ణానగర్ రామకోటి నాయక్ , రాముడు, శేషు , దరగయ్య, మూర్తుజా, ఇబ్రాహీం,యుగంధర్ రెడ్డి, చలమరెడ్డి, పుల్లయ్య, రాజు, ఆనంద్ , కృపాకర్, హిదయతుల్ల , ప్రకాష్, వెంకటేష్ , నారాయణ స్వామి, తదితరులతో కలిసి విడుదల చేయడం జరిగింది.



ఈ రోజు బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంపై

మండల కేంద్రమైన పాములపాడులో మండల స్థాయి నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నందికొట్కూరు నియోజవర్గం ఇన్చార్జి డాక్టర్-ధారా సుధీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, సంపద సృష్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలను ఇస్తానని నమ్మబలికి ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు.బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అని అధికారంలోకి వచ్చాడని, నేడు అన్ని గ్రామాల్లో ప్రజల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ గురించి ప్రజలకు తెలపాలని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### జిల్లా వ్యాప్తంగా ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలలో

# కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ

**సరైన ధ్రువపత్రాలు లేని 62 మోటార్ సైకిల్లు, 04 ఆటోలు,13 క్వార్టర్ బాటిళ్ళు స్వాధీనం**

**నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**






**నంద్యాల క్రైం, జులై 20, (రిపబ్లిక్ న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు, సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో శిరివెళ్ల, ఆళ్లగడ్డ రూరల్, కొలిమిగుండ్ల, ఆత్మకూరు, వెలుగోడు, బ్రాహ్మణకోట్కూరు, ఎన్.రాచర్ల మొదలగు పోలీస్ స్టేషన్ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు**

ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామం నందు ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వనికందిన్నే గ్రామం నందు ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 11 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 09 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. డోన్ సబ్ డివిజన్ ఎన్.రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీతండా గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నందు ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు రూరల్ సర్కిల్ వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగడగూడూరు గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, వెలుగోడు పాములపాడు ఎస్ఐ ల సహకారంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్లు,04 ఆటోలు,13 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం బ్రహ్మనకొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 08 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. “నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని పోలీస్ అధికారులు తెలిపారు.

# నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**. ప్రారంభించిన జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ . జాతీయ స్కూల్ చెస్ టోర్నమెంట్ కు రాష్ట్ర జట్టు ఎంపిక**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.

**నంద్యాల జూలై 21( రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఆదివారం స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది. రాష్ట్ర చెస్ సంఘం నిర్వాహక కార్యదర్శి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మేధాశక్తిని పదును పెట్టే క్రీడ అని, క్రీడాకారులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను,విద్యా సంస్థల నిర్వాహకులను కోరారు. నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ నంద్యాలలో చెస్ సంఘం ఆధ్వర్యంలో తరచూ చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ఈ క్రీడకు నంద్యాలలో మంచి ప్రాచుర్యం వచ్చిందన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చదరంగంలో విజయానికి పావులు కదిపిన విధంగానే జీవితంలో విజయం సాధించడానికి సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి సుధాకర్ రెడ్డి లతో పాటు రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్,నేషనల్ ఆర్బిటర్ గోవింద జీయర్,జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, టోర్నమెంట్ కోఆర్డినేటర్ సుజాత, వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### భారత్ వికాస్ పరిషత్ నంద్యాల

# అధ్యక్షునిగా కండే ఆనంద్

**నంద్యాల జూలై 21 (రిపబ్లిక్ న్యూస్) :**

భారత వికాస రత్నం బాలచంద్రుడు( పి ఎం ఆర్ కళాశాల కరస్పాండెంట్) అధ్యక్షతన ఆదివారం పి ఎం ఆర్ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశమునకు బాలచంద్రుడు అధ్యక్షత వహించారు. . ఈ కార్యక్రమంలో భారత వికాస పరిషత్ నంద్యాల బ్రాంచ్ అధ్యక్షునిగా ఖండే ఆనంద్ గురూజీ ని , వంకదార గోపాలకృష్ణ ని ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత వికాస రత్నం బాలచంద్రుడు మాట్లాడుతూ ఖండే ఆనంద్ గురూజీ గత 20 సంవత్సరముల నుండి ఉచితంగా యోగానే కాకుండా సభ్యుల సహకారం తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన అనుభవం కలదు, భారత్ వికాస్ పరిషత్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అలాగే నూతన సభ్యత్వ నమోదుకు ఒక్కొక్కరు 1000/- ప్రకారం చెల్లించి 30 మంది వెంటనే సభ్యత్వం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి త్వరలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని బాలచంద్రుడు తెలిపారు.మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి భారత్ వికాస్ రత్న బాలచంద్రుడు గారు కలసి సభ్యత్వ నమోదు పుస్తకాలను భారత్ వికాస్ పరిషత్ “పరిచయం “ కరపత్రాలను ఖండే ఆనంద్ గురూజీ కి అందజేసి 500 మంది పైన సభ్యత్వాలను నమోదు చేసి సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని కోరుకుంటూ అభినందిచారు పలువురు భారత వికాస్



పరిషత్ సభ్యులు అధ్యక్ష ,ఉపాధ్యక్షుల కి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఖండే ఆనంద గురూజీ అధ్యక్షతన భారత వికాస్ పరిషత్ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని మాజీ రాష్ట్ర ఉప కార్యదర్శి శ్రీ ఎం.వి.వి మోహన్ రావు ఖండే ఆనంద గురూజీ ని అభినందించారు.

ఆనంద గురూజీ భారత వికాస పరిషత్ రత్న బాలచంద్రుడుదార్శనికతను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రామ్మోహన్ , బాలకృష్ణ , భారత్ వికాస్ పరిషత్ మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,సంఘమిత్ర అధ్యక్షులు శ్రీనివాసులు శక్రమ్ హరిబాబు, సుబ్బారావు, రామాంజనేయులు, విశ్రాంత తహశీల్దార్ జనార్ధన్, లాయర్ వెంకటేశ్వర్లు ,పాలూరు రాజా , నేట్ల మహేశ్వర రెడ్డి,అపర్ణ, ధనుంజయ బుద్ధుడు ,తిమ్మయ్య,రామచంద్రయ్య ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### రెడ్లపై కూటమి ప్రభుత్వం

# కక్ష సాధింపు చర్యలు



**నంద్యాల జూలై 21( రిపబ్లిక్ న్యూస్) ::** కూటమి ప్రభుత్వంలో రెడ్డిసామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రెడ్డి కమ్యూనిటీ సొసైటీ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు ఇడమకంటి జయ భారత్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక రెడ్డి కమ్యూనిటీ సొసైటీకార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జయభారత్ రెడ్డి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా రాష్ట్రంలో ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగాచేసుకుని వారి మనోభావాలు దెబ్బతినేలా నాయకులు దూషణలు చేస్తున్నారన్నారు. నగరి ఎమ్మెల్యేగాలి భానుప్రకాష్..విచక్షణ కోల్పోయి, మహిళ అని చూడకుండా సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా మాజీ మంత్రి రోజుపై అసభ్యకర వ్యాఖ్యలుచేయడం తగదన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com